10



వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో కృష్ణ, గోదావరి నదీ పరీవాహక జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశానికి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హాజరై తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 13 జూన్ 2025 | ■ 10 పేజీలు


8

# ప్ర కృతి.. కోపం!

## ఆరుగురిని మింగిన పిడుగు

పిడుగులు బీభత్సం సృష్టించాయి. ఆదిలాబాద్ జిల్లా వేర్వేరు గ్రామాల్లో గురువారం పిడుగుపడి ఆరుగురు మృతిచెందారు. గాదిగూడలో నలుగురు, బేల మండలం లో ఇద్దరు మృతిచెందారు. మృతుల్లో పెందూర్ మనో హర్ (49), పెందూర్ సంజన(14), రంభబాయి, భీంబా యి, బేల మండలంలోని సాంగిడికి చెందిన గెడం నందిని (45), ఫోన్కాస్కు చెందిన కోవ సునిత (38)లు ఉన్నారు. గాదిగూడలోని పిప్రి గ్రామానికి చెం దిన పెందూర్ మనోహర్ తన వ్యవసాయ భూమిలో విత్తనాలు విత్తడానికి సంజన, రంభబాయి, భీంబాయి, శేఖర్, శంకర్, విశ్వనాథ్, కైలాస్, నందనిలతో కలిసి పనులకు వెళ్లారు. ఈ సమయంలో వర్షం కురియ డంతో గుడిసెలోకి వెళ్లి భోజనం చేస్తున్న సమయంలో పిడుగుపడగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బేల మండలంలోని సాంగిడి గ్రామానికి చెందిన గెడం నందిని వ్యవసాయ చేనులో విత్తనాలను నాటుతుండగా పిడుగు పడి మృతి చెందింది. ఫోన్కార్డ్కు చెందిన కోవ సునిత పంట చేనులో పనులు చేస్తుండగానే పిడుగుపడి మృతి చెందారు. ఈ ఘటనలతో గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

-ఆదిలాబాద్ ప్రతినిధి, ప్రభాత సమాచారం

- ఆదిలాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం
- కూలీలపై పిడుగు పాటుతో ఆరుగురు మృత్యువాత
- రెండు చోట్ల ప్రమాదాలు..
- బేల మండలంలో ఇద్దరు
- గాదిగూడలో నలుగురు
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- రిమ్స్‌కు తరలింపు
- మృతులంతా వ్యవసాయ కూలీలే
- విత్తనాలు నాటుతుండగా ప్రమాదం
- ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు









10

## పోలీసులకు దొరికారో

# ఫింగర్ ప్రింట్ ఇవ్వాల్సిందే

- పోలీసుల చేతిలో నేరస్తుల పూర్తి సమాచారం నమోదుకు నూతన టెక్నాలిజీ..
- పాత నేరస్తులపై నిరంతరం పటిష్ట నిఘా
- కొత్త టెక్నాలిజీతో నేరాల కట్టడి
- శాంతిభద్రతలు కాపాడేందుకు నూతన టెక్నాలిజీ అంటున్న పోలీసు అధికారులు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'అంబిస్' టెక్నాలిజీ అమలుకు శ్రీకారం
- నిర్మల్ జిల్లాలో 12 పోలీస్ స్టేషన్‌లకు పరికరాల అందజేత.. త్వరలో శిక్షణ

నేరాల నియంత్రణకు కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు కొత్తగా మంజూరైన టెక్నాలజీ సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ యుగంలో నేరగాళ్లు తెలివి మీరుతున్నారు, దర్యాప్తు అధికారులకు చిక్కకుండా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. గతంలో వేలి ముద్రల ఆధారంగానేదర్యాప్తు చేసేవారు, కానీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అంబిస్ టెక్నాలజీతో కాలి ముద్రలు, ఐరిస్, ముఖ కవళికలు, ఎత్తు, బరువు చేతి రాత, ఇలా ప్రతీ విషయాన్ని నమోదు చేయవచ్చు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం12 పోలీసు స్టేషన్లకు ఈ అంబిస్ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గతంలో అఫిజ్ టెక్నాలజీ ఉపయోగించి లైవ్ స్కానర్ ద్వారా వేలిముద్రలు మాత్రమే తీసుకునేవాళ్లం కానీ ఇప్పటి నుండి అంబిస్‌ను ఉపయోగిస్తామన్నారు.

# ఆదిలాబాద్‌లో డ్రగ్స్ కలకలం



7లో

- డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు
- నిందితుడి వద్ద నుంచి మూడు డ్రగ్స్ బాటిల్, స్కూటీ స్వాధీనం..
- ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్‌ను గుట్టు రట్టు చేసిన పోలీసులు
- ఐదుగురిపై కేసు నమోదు..
- ప్రభుత్వ లెక్చరర్‌పై కేసు నమోదు

అత్యాశతో ఫ్రాడ్ కంపెనీలో డబ్బులు పెట్టి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ లెక్చరర్ సత్యనారాయణ అనే వ్యక్తి చైన్ సిస్టం పేరుతో బోనస్లు వస్తాయంటూ పలువురిని మోసం చేశాడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మత్తు పదార్థాలను అమ్ముతున్న పట్టణానికి చెందిన దహికాంబ్లే వికాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి 3డ్రగ్ బాటిల్స్, స్కూటీ స్వాధీనం చేసుకున్నామని, దీంతోపాటు పట్టణంలోని ఓ హోటల్‌లో ఆన్‌లైన్ గేమ్ ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

# స్కూల్స్ రీ ఓపెన్



- పునః ప్రారంభమైన పాఠశాలలు
- భారంగా బడిబాట పట్టిన విద్యార్థులు

వేసవి సెలవుల అనంతరం గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమయ్యాయి.. సెలువుల్లో ఆనందంగా గడిపిన విద్యార్థులు భారంగా బడిబాట పట్టారున తొలిరోజు హాజరు శాతం తక్కువగానే నమోదైంది. కొన్ని చోట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు ఇచ్చి స్వాగతం పలికారు. పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు



**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)** విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమాసాగర్రావు, డి.సి.పి, భాస్కర్, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉన్నత పాఠశాల -జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కావడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అనేది పునాది వంటిదని, ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాల వంటివని, ఇక్కడ చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు విలువలు బోధించబడతాయని, సమాజ సేవ అలవడుతుందని అన్నారు. ప్రపంచంలోనే యువత అధిక మొత్తంలో ఉన్న దేశం మనదేనని, సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా ఎదుగుతామని అన్నారు. అతి తక్కువ కాలంలో పనులు చేపట్టి పూర్తి చేసిన మహా ప్రస్థానం, డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనతో పాటు ఈ భవన నిర్మాణం నిలిచిపోతుందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ఆలోచించి తాను చదివిన పాఠశాల, కళాశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యమేనని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. జిల్లాలో 283 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 4 వేల 800 మంది విద్యార్థులు అదనంగా విద్య అభ్యసించారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని, విద్యా రంగంలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.










# కరెంట్ పోల్ టాక్స్ రద్దుచేయాలని కేబుల్ ఆపరేటర్ల ర్యాలీ






**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)** పట్టణాలలో గ్రామాలలో ప్రభుత్వసేవలను ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్న కేబుల్ ఆపరేటర్లకు ప్రభుత్వం అండగాఉండి కేబుల్ ఆపరేటర్ల పోల్ టాక్స్ ను వెంటనే రద్దుచేచేయాలని కోరుతూ గురువారం కేబుల్ ఆపరేటర్ల సంఘము ఆధ్వర్యంలో కలెక్టరేట్ చౌరస్తానుండి కలెక్టరు కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు కేబులు ఆపరేటర్లసమస్య పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మా ట్లాడుతూ గ్రామాలలో యువత నిరుద్యోగ సమస్యలతో సతమవుతు కుటుంబ పోషణ కోసం స్వశక్తితో జీవనం సాగిస్తు ఇటు ప్రజలకు ప్రభుత్వానికి సేవకులుగా ఉంటు న్నారన్నారు ప్రభుత్వం స్పందించి కేబుల్ ఆపరేటర్ల పోల్ టాక్స్ రద్దుచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేబుల్ ఆపరేటర్లు గోళ్ళ రాజమల్లు .స్వామి. పేరాగాని భూమేష్.షేపూరి శంకర్ గౌడ్. చిన్నన్న. గుండా రవీందర్.బుచ్చగౌడ్ సత్యం. నల్గొండ శంకర్ బండి రాజన్న తోపాటు పలువురు పాల్గొన్నారు.



### ఘనంగా పాఠశాలల
# పునఃప్రారంభ దినోత్సవం

**మామడ, జూన్ 12 (ప్రభాత సమాచారం)** ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలనే చేర్పించాలని కోరారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి పి. రామరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సమితి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

### పిడుగు పాటుకు గురికాకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)** ఇటీవల కాలంలో పిడుగు పాటు అనేది కామన్ అయిపోయింది. క్యుములోనింబస్ మేఘాల వల్ల అధికంగా ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు పడుతున్నాయి. అయితే వాటినుండి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి సూచించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూల ప్రభావం చూపుతున్న సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వస్తు న్నప్పుడు.. పిడుగు పాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

### నిర్మల్ పట్టణంలో అదనపు
# కలెక్టర్ విస్తృత పర్యటన

**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)** వర్షాకాలం ముందు నాళాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిర్మల్ పట్టణంలోని జౌలీ నాళ, చైన్ గేట్ నాళ, దివ్యనగర్ పార్క్, రాంజీ గోండు విగ్రహ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా నాళాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించాలని సూచించారు. ప్రజలు నాళాల్లో చెత్త వేయకుండా ఉండేందుకు అవగాహన



కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి వర్షాకాలానికి ముందు నాళాల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహిస్తే, వరదల సమస్య తలెత్తదని చెప్పారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పార్కులకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు హరి భువన్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను



నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నెహ్రూనగర్, గాంధీనగర్ లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం, మాట్లాడటం



నేర్పించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది నిర్మాణ పనులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

## టాస్క్ ఆర్.సి. మేనేజర్ సాయికుమార్

**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా 2వ బ్యాచ్ ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 16వ తేదీ నుండి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9502786438 నెంబర్లో లేదా ఆన్లైన్లో https://shorturl.at/CRzqBలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలని,



బాలల హక్కులను కాపాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలలో కలిసి రావాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏరియాను సందర్శించిన అప్మెల్ ఎండి నాగరాజు




**మందమర్రి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

సింగరేణి అనుబంధ సంస్థ అప్మెల్ ఎండి నాగరాజు ఏరియాలో పర్యటించారు. గురువారం ఏరియా పర్యటనలో భాగంగా జిఎం కార్యాలయంకు రాగా ఏరియా జిఎం జి దేవేందర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 30వ తేదీన పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా అప్మెల్ ఎండిని ఘనంగా ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మాట్లాడారు. ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని, పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఎజిఎం ఈఅండ్ఎం వెంకటరమణ, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఎస్ఇ ఐఇడికె కిరణ్ కుమార్ డీజీఎం ఎఫ్అండ్ఎ ఆర్విఎస్ ఆర్కే ప్రసాద్, ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి

**ఇచ్చోడ, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటం వలన ప్రజలు మరియు ఆటో డ్రైవర్లు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్టాండ్ ఆవరణలో నిల్వ ఉన్న నీటి వద్ద మోరం వేయించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ను ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చి అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన

**ఇచ్చోడ, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాతశాల నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని జడ్పీ సి ఈ ఓ జితేందర్ రెడ్డి అన్నారు.గురువారం రోజున మండలంలోని బోరిగామ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో బడి బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతు. ప్రభుత్వపాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు మంచి విద్యాబోధన, ఉచితంగా పుస్తకాలు సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చిన్నారుల భవితకు పునాదులు అంగన్వాడీ కేంద్రాలు

**మందమర్రి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

10 సంవత్సరాలలోపు చిన్నారుల బంగారు భవితకు పునాదులు అంగన్వాడి కేంద్రాలను వీటిని సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల టి డబ్ల్యూ రవూఫ్ ఖాన్, సిడిపిఓ విజయలక్ష్మిలు అన్నారు. పట్టణంలోని విద్యానగర్ సెక్టర్లో నాలుగవ కేంద్రం, ఒకటవ జోన్ లోని మూడవ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం అంగన్వాడి బడిబాట కార్యక్రమం ప్రారం భించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీలో నూతనంగా చేరిన పిల్లలకు అక్షరా భ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలాంటివని, పిల్లల భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు, పిల్లల తల్లితండ్రులు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రైతులు శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో
# వ్యవసాయం కొత్తపుంతలు తొక్కాలి
### సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వంజిరి రైతు వేదికలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, రైతులు - శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో వ్యవసాయ సాగుశైలిలో మార్పు తేవాలని తద్వారా పటిష్టమైన, సమగ్రత కలిగిన వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. అంతేగాక ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయుట, వాతావరణ ఆధారిత పంటల నిర్వహణ, దిగుబడుల పెరుగుదల, ఆదాయ భద్రతపై అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. తదనంతరం రైతుసోదరులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ పంటమార్పిడి పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ ముగింపు కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్త శ్రీ.నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, గోధనుకా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శాస్త్రవేత్త శంకర్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శైలేష్, సృజన, ధనుకా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏరియా మేనేజర్ నగేష్ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు.





## బాల కార్మికులను పని పెట్టుకోవద్దు

**మందమర్రి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బాల కార్మికుల సంకెళ్లని తెంచుదాం.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం అనే నినాదంతో కూడిన కరపత్రాలను సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు పట్టణ కూడలిలో ఆవిష్కరించారు. గురువారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కరపత్రాలను ఆవిష్కరించి బాల కార్మికులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడారు. బాలలు, బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతే, దేశ భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. బాలలకు తగిన విద్యాభ్యాసం, శిక్షణ అందించి విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రభుత్వంతో పాటు సమాజం కూడా బాధ్యతగా గుర్తించాలన్నారు. వ్యవసాయ సంస్కరణలు, ఉపాధి కల్పన పథకాలు, పేదల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించటం, అవ్యవస్థీకృత రంగాలను ప్రోత్సహించటం, సహకార సంఘాల ఏర్పాటు, సాంఘిక భద్రతా పథకాల రూపకల్పన వంటి చర్యలు పరోక్షంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉపయోగపడ తాయని అందువల్ల ప్రభుత్వం వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు, సైకాలజిస్ట్ డా,, అంబాల సమ్మయ్య, సభ్యులు రాజు, సాయి లు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యల పరిష్కారం



**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి గురువారం నిర్మల్ గ్రామీణ మండలంలోని ఎల్లపల్లి, లక్ష్మణచందా మండలాల్లో నిర్వహిస్తున్న భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రజల భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడానికే భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు పూర్తి స్థాయిలో పాల్గొని తమ సమస్యలను అధికారులు ముందుంచాలని, అధికారులు కూడా బాధ్యతతో స్పందించి పరిష్కారం కల్పించాలన్నారు. సదస్సులు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు సంతోష్, సరిత, ఆర్ఐ విజయ్‌కుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాల కార్మికులతో పని చేయిస్తే చర్యలు తప్పవు




**ముథోల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బాల కార్మికులతో పనిచేయిస్తే చర్యలు తప్పవని జిల్లా న్యాయమూర్తి రాధిక అన్నారు. మండలంలోని తరోడ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం న్యాయ సేవా సమితి,సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడి ఈడుపిల్లలందరినీ బడికి పంపాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాలలను పనిలో పెట్టుకోకూడదని సూచించారు . బాల కార్మికుల ను పనిలో పెట్టిన వారికి,పనిలో ఉంచిన వారికి చర్యలు తప్పవని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా పాఠ శాలలకు పంపాలని పేర్కొన్నారు. అలాగే బాల్య వివాలను నిర్మూలించాలని సూచించారు. ఎవరు కూడా బాల్యవివాహాలను, ప్రోత్సహించకూడదని అన్నారు. అలా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాటిపై ప్రత్యేక కమిటీ పర్యవేక్షిస్తుందని అన్నారు .ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు .ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సమదుస్తులు పంపిణిచేశారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సెస్ ,సిడిపివో సరోజిని ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు గురైన మృతదేహాలను పరిశీలించి,
# క్షతగాత్రులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**జైనూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో గురువారం పిడుగుపాటుతో పలువురు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు, పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరం అనుకుంటే హైదరాబాద్ రిఫర్ చేయాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను సుగుణక్క కోరారు.అనంతరం మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. మృతదేహాలకు త్వరగా పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసులకు, వైద్య సిబ్బందికి సూచించారు. ఈ ఘటనపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, తనకు ఆసుపత్రి వెళ్లి ఏర్పాట్లు చూడాలని ఆదేశించినట్లు సుగుణక్క పేర్కొన్నారు. గాదిగూడ మండలం పిప్రి గ్రామంలో పడిన పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేస్తున్న నలుగురు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి, బేల మండలం సోన్ కాస్ గ్రామంలో ఇద్దరు మృతి చెందాగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి, ఉట్నూర్ మండలం కుమ్మరి తాండాలో పిడుగుపాటుకు ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు సంబంధిత పోలీసులు, అధికారులు పేర్కొన్నారు. సుగుణక్క వెంట టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్,మావల, గుడిహత్నూర్ మండలాల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మల్యాల కరుణాకర్, మావల వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, పరత్వాగ్ విశాల్,నారాయణ సెండే పాల్గొన్నారు.



# ఫ్లెక్సీలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకోమని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉత్నూర్ చౌరస్తా, పాత బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ ఫ్లెక్సీలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి వాటి స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారన్నారు. మేం ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీ ఫ్లెక్సీ లు తొలగించామా? అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ఈ ఫ్లెక్సీలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలను సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే మర్యాదగా ఉండదని ఆయన హెచ్చరించారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు నిరసన తెలిపి స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తున్నట్లు వివరించారు. తమ ఫ్లెక్సీలను తొలగించి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు మీడియా ద్వారా తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ శాతరాజు రాజన్న, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, శంకర్రావు, గడికొప్పుల సతీష్, పెట్టం తిరుపతి, చుంచు తిరుపతి, గోల్కొండ సత్తయ్య, వెంకటేష్, షాబు, ముత్తే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యాభివృద్ధికి కృషి

**ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఏపీఎవో ఉద్దవ్ అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని వట్టి వాగు దిశా మోడల్ పాఠశాలలో ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో అడ్మిషన్ చేయించాలని కోరారు. గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అంద జేస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచిం చారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తొందరపడి రైతులు పత్తి విత్తుకోవద్దు



**బెజ్జూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని సోమిని, గ్రామంలో పత్తి పంట పైన రైతులకు ఏవో నాగరాజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సుమారు 60 సెంటీమీటర్ల వర్షపాతం పడిన తర్వాతనే పత్తి పంటను విత్తుకోవాలి అని,ఇంకా మనకు అంతమేర వర్షపాతం నమోదు కాని కారణంగా రైతులు ఎవరు కూడా పత్తి విత్తనాలను తమ చేన్లలో వెతుక్కోవద్దని,పత్తి విత్తనము 3- 6 సెంటీమీటర్ల లోతులో మాత్రమే విత్తుకోవాలని రైతులకు పలు సల హాలు సూచనలు తెలిపారు.అనంతరం డిసియస్ సోమిని సెంటర్ లోని రికార్డులను పరిశీలించి, రైతుల కు యూరియా సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన ఎంహెచ్‌డీ నాయకులు



**బెల్లంపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమా అభివృద్ధి శాఖ మంత్రిగా లక్ష్మణ్ కుమార్, కార్మిక, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకట స్వామిలను ఎంహెచ్‌డీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జాతీయ, రాష్ట్ర నాయకులు దండు సురేందర్, జాతీయ అధ్యక్షులు శంకర్, రాష్ట్ర అధ్యక్షుడు రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, ఎమ్మెస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కన్నెపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
నేడు పలు విద్యుత్ సబ్ స్టేషన్లకు సరఫరాలో అంతరాయం ఉంటుందని భీమిని, కన్నెపల్లి ఏఈ రాజ నర్సు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు బెల్లంపల్లి 132 కెవి సబ్ స్టేషన్‌లో మరమత్తుల కారణంగా అంతరాయం ఉంటుందన్నారు.

# ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలి



**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని పరీక్షల సహాయ కమిషనర్ సోమవార్ పేట్ ప్రధాన ఉపాధ్యాయులు ముదరావు పరమేశ్వర్ అన్నారు. గురువారం పట్టణంలోని సోము వారిపెట్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను, యూనిఫామ్ లను అందచేయుచున్నదని అన్నారు. ఉదయం విద్యార్థులకు రాగిజావ తో పాటు మధ్యాహ్నం శుచి, రుచికరమైన భోజనాన్ని కూడా ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత కృత్రిమ మేధ విద్య బోధించబడుచున్నదని వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధనగావించబడుచున్నదని, విద్యార్థులు పాఠ్యరంగాలతో పాటు సహ పాఠ్య కార్యకలాపాలలో రాణించేలా వారిని తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. పాఠశాలల్లో విద్యార్థుల మానసిక, ఆరోగ్య, శారీరక పెంపుదలకు యోగా, క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయని చెప్పారు. వీటన్నిటిని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ,అందుకు తమ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల పై గల మోజును వీడాలని,ఆర్థికగా భారాన్ని తగ్గించుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలను ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్, మనోహర్ రెడ్డి ,లక్ష్మణ్ ,ఉజ్మా, శకుంతల ,నివేదిత లతోపాటు పోషకులు, స్థానిక ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నిర్మల్ మండలంలోని అక్కాపూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి బడి పండుగలు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పూల వర్షం కురిపిస్తూ రంగు రంగుల గాలి బుడగలతో మామిడి తోరణాలతో స్వాగతం పలికారు. పాఠశాల వాతావరణం పండగల తలపిస్తుందని గ్రామస్తులు పోషకులు తెలిపారు.అక్కాపూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ,ఈజీఎస్ ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ఉపాధ్యాయులు మొక్కలు నాటారు మరియు ప్రియమైన విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటి పుస్తకాలు మరియు యూనిఫామ్ పంపిణీ చేశారు.

## అతిథి అధ్యాపకుల కోసం
## దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ గురుకుల కళాశాల, పాఠశాలలో అతిథి అధ్యాపకులు, ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల కళాశాల, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి జె డేనియల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం గాను ఇంటర్, పదవ తరగతి వరకు విద్యా బోధన చేయవలసి ఉంటుందని తెలిపారు. కళాశాలలో మ్యాథమెటిక్స్, వృక్ష శాస్త్రం జీవశాస్త్రం, సంస్కృతం సబ్జెక్టులు బోధించేందుకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు బిఈడి సంబంధిత సబ్జెక్టులో పిజి ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఉంటుందని విద్యా బోధన డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని గురుకుల కళాశాలలో ఉదయం ఈ నెల 14 రోజున 10 గంటలకు డెమోకు హాజరు కావాలని అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని డెమో మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గురుకుల కళాశాలలో లో దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9908016859 సంబర్ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.



## పిల్లలకు పువ్వులు ఇచ్చి..
## పాఠశాలకు స్వాగతం పలికి

**నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో జిల్లా కేంద్రాన్ని ఆశ్రమ గిరిజన పాఠశాలలో తొలిరోజు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి తుకారాం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాగతం పలికారు. పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులతో పాటు కొత్త విద్యార్థులకు పుష్పాలు అందించి పండుగ వాతావరణంలో బడి ప్రారంభ వేడుకలను నిర్వహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సదుపాలతో పాటు కార్పోరేట్ స్థాయి విద్యను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలగ గజ్జరం ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## జీలుగు విత్తనాలు పంపిణీ



**బెల్లంపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో రాయితీ జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు. బెల్లంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘ ఛైర్మెన్ చింతం స్వామితో కలిసి జిల్లా వ్యవసాయ అధికారిని కల్పన జీలుగా విత్తనాల పంపిణీ చేశారు. మండలానికి 333 జీలుగా విత్తనాలు వచ్చాయని, 30కిలోల బస్తా ధర రూ.2138, కాగా ఇది సబ్సిడీ ధర అని, వరి వేసే రైతులు జీలుగా వేసుకోవాలని, ఒక బస్తా 2-3 ఎకరాలకు వేసుకోవచ్చునని కల్పన తెలిపారు.

## చాకెపల్లిలో ఆగని చెరువుల కబ్జాలు

**బెల్లంపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం చాకెపల్లిలో జరుగుతున్న చెరువు కబ్జాలని గమనించి మత్స్యకార సంఘం నాయకులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్‌కి సమాచారం ఇవ్వడంతో చెరువులను కబ్జా చేస్తున్న విషయం గురువారం బయటపడింది. ఇటీవలే గన్నికుంట చెరువు కబ్జా చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఆ కక్కుర్తి నాయకుని అండ చూసుకొని చెరువులను ధ్వంసం చేస్తూ కబ్జాలు చేస్తున్నారు.

# ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి



**ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేం ద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, తూకం వేయని ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లు కప్పి రక్షించాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం తడిసి నష్టపోకుండా రక్షణ చర్య లు చేపట్టాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు, రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## రైలులో మహిళ ప్రసవం

**బాసర, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

రైలులో పండంటి బిడ్డకు జన్మ నిచ్చింది ఓ తల్లి. వివరాల్లోకి వెళితే గురువారం చికిత్స నిమిత్తం నిజామాబాద్ పట్టణానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పక్కనే మహారాష్ట్ర సరిహద్దులోని కర్కేలి గ్రామానికి చెందిన నాగేశ్వరి మగబిడ్డకు జన్మనిచ్చింది. కాచిగూడ- నాగర్‌సోల్ రైలులో నిజామాబాద్ నుంచి వస్తుండగా బాసరలో ఈ సంఘటన చోటు చేసుకుంది. తల్లి బిడ్డను అంబులెన్స్‌లో భైంసా ఆసుపత్రికి తరలించారు సంబంధిత అధికారులు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

## పిల్లలకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



**దండేపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్టంలో పునః ప్రారంభమైన పాఠశాలు దండేపల్లి మండలం వెల్గనూరు ఉన్నత పాఠశాలలో కొత్తగా చేరిన ఆరవ తరగతి పిల్లలకు గురువారం ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో ఉండి బాగా చదువుకోని పుట్టిన ఊరుకి చదువుకున్న బడికి బోధించిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఖానాపూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, ఖానాపూర్ ఎంపీడీవో సునీత సూచించారు. గురువారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రాల నెపంతో వృద్ధుడిపై దాడి

**లోకేశ్వరం, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ఆ కుటుంబ సభ్యులు తరచూ అనారో గ్యానికి గురవుతున్నారు. వారి సమీప బంధువే మంత్రాలు చేయడంతోనే అలా జరుగుతుందని భావించిన ఇరువురు వ్యక్తులు బండరాయితో తలపై కొట్టడంతో వృద్ధుడు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నగర్ గ్రామానికి చెందిన గడ్డం పోసులు (64) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్, గడ్డం సాయిలు కుటుంబ సభ్యులకు మంత్రాలు చేస్తూ అనారోగ్యాలకు కారకుడు అవుతున్నాడని భావించిన వారు ఇరువురు గురువారం ఉదయం బండరాయితో తలపై కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పాఠశాలలు పునఃప్రారంభం

**జైనూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

స్థానిక బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతీబాయి, ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.

**వాంకిడి :** వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సెలవుల అనంతరం విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పూల బొకేలతో ఆహ్వానిస్తూ పాఠశాలలోపల స్వాగతం పలికారు. పాఠశాలలు పనర్ ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు రావాలని వాంకిడి ఉన్నత పాఠశాల హెచ్ఎం నటరాజ్ కోరారు.

**సిర్పూరు(టి) :** సిర్పూరు(టి) మండలంలో గురువారం పాఠశాలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు.. పాఠశాలలు పునఃప్రారంభం కావటంతో పరిసరాల పరిశుభ్రతను కూడా ముందస్తుగా చేయించారు.



బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేట్టు తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సూచించారు.

## గాదిగూడ ఘటనపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



**ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని గాదిగుడా మండలం పిప్పిరి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో గురువారం పిడుగుపాటుతో ఆరుగురు రైతులు మృతి చెందడంతో పాటు పలువురికి తీవ్రగాయాలు అయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని సంఘటన స్థలానికి రాలేక పోతున్నానని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా రిమ్స్ సూపరింటెండెంట్ ను కోరారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి



**చెన్నూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. చెన్నూరు పట్టణం పక్కనే గోదావరి ఉన్నా శాశ్వతంగా తాగునీరు అందించడం లేదని, వెంటనే తాగునీరందించాలన్నారు. అలాగే చెన్నూరు పట్టణంలో ప్రజలు ఇండ్లు కట్టుకోవా లంటే ఇసుక దొరకడం లేదని, చెన్నూరు పట్టణం పక్కనే గోదావరి నది వద్ద ఉన్నా ఇసుకకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం ఏంటని మండిపడ్డారు. ముఖ్యంగా చెన్నూరు పట్టణంలో దహన సంస్కారాలు చేయాలంటే ఇప్పటికి శ్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, శ్మశాన వాటికను వెంటనే నిర్మించాలన్నారు. మున్సిపాలిటీలో రోడ్డు, డ్రైనేజీలు సరిగ్గా లేక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిని నిర్మించాలన్నారు. చెన్నూరులో నిర్మించిన వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ భవనం పూర్తయినా ప్రారంభించలేదని వెంటనే పారరంభించా లన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడు బత్తుల సమ్మయ్య, పట్టణాధ్యక్షుడు తుమ్మ శ్రీపాల్, నాయకులు కొండపాక చారి, శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీకాంత్, నారాయణ, రాజారాం, రమేష్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



**ఉట్నూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం సక్రమంగా అందించాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని గంగన్నపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికారం అందించాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూనే పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వర్షాకాలం ప్రారంభం అయినందున వ్యాధులు రాకుండా పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గోమాస ఉమారాణి, ఎంఈఓ ఆశన్న, ఐసీడీఎస్ సూపర్ వైజర్ మంజులత, అంగన్వాడీ టీచర్ రత్నమాల, పిల్లలు ఉన్నారు.



## జిల్లా వాసికి సామాజిక సేవ స్పూర్తి పురస్కారం అవార్డు

**మంచిర్యాల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ రవీంద్రభారతీలో జరిగిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్‌కు సామాజిక సేవ స్పూర్తి పురస్కారం అవార్డు లభించింది. మాల కమ్యూనిటీలో కొనసాగుతూ పేదవారికి తన వంతుగా సహాయం చేస్తూ సామాజిక కార్యక్రమాల్లో 25 సంవత్సరాలుగా నిర్వీరామంగా పని చేస్తున్న సుధీర్‌ను వసుంధర విజ్ఞాన వికాస మండలి జ్యూరి కమిటీ గుర్తించి స్పూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని సుధీర్ అందుకున్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఖానాపూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలో గురువారం పెనుప్రమాదం తప్పింది.. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధిలో భారీ వాహనల రాకపోకలు సాగిస్తుండగా రోడ్డుపైన అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లు లారీకి తగిలి తెగిపోయి నిప్పులు చెలరేగాయి. దీంతో అక్కడి వ్యాపారులు ఒక్కసారిగా భయాందోళనకు గురై దుకాణాల నుంచి పరుగులు తీశారు. వెంటనే విద్యుత్ కార్యాలయానికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది.

## పేకాట స్థావరంపై టాస్కోర్స్ దాడులు

**ఆదిలాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక రెవెన్యూ గెస్ట్ హౌస్ నందు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేయగా ఆరుగురు సంఘటన స్థలంలో పేకాట ఆడుతూ పట్టుబడ్డారని తెలియజేశారు. ఈ సంఘటన నందు పట్టుపడ్డ నిందితులలో నలుగురు రిటైర్డ్ ఉద్యోగులు ఇద్దరు సాధారణ పౌరులు ఉన్నట్టు తెలిపారు. వీరి వద్ద నుండి దాదాపు రూ 9,140/- నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# చైన్ సిస్టం పేరిట మోసం

**డ్రగ్స్ అమ్ముతూ ఒకరు అరెస్ట్.. ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్ గుట్టురట్టు..**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
అత్యాశతో ఫ్రాడ్ కంపెనీలో డబ్బులు పెట్టి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ లెక్చరర్ సత్యనారాయణ అనే వ్యక్తి వాట్సప్ గ్రూపు తయారు చేసి చైన్ సిస్టం పేరుతో బోనస్లు వస్తాయంటూ పలువురిని మోసం చేశాడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన ఐదుగురు డాలర్లలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని మోసం చేయగా వారిపైనా కేసులు పెట్టామన్నారు. ఇదిలా ఉంటే.. మత్తు పదార్థాలను అమ్ముతున్న ఆదిలాబాద్ పట్టణానికి చెందిన దహికాంబ్లే వికాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నిందితుడి నుంచి 3డ్రగ్ బాటిల్స్, స్కూటీ స్వాధీనం చేసుకున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ఎక్కువ రేటుకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడని చెప్పారు. పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. దీంతోపాటు ఆదిలాబాద్ పట్టణంలోని పంచవతి హోటల్‌లో బుధవారం ఓ గదిలో ఆన్‌లైన్ గేమ్ ఆడి అమాయకులను మోసం చేస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అక్కడ కొంతమంది ఆన్‌లైన్ గేమ్ ఆడుతూన్నారనే పక్కా సమాచారంతో.. పోలీసు సిబ్బంది తనిఖీ చేశారన్నారు. ఇందులో ఐదుగురు వ్యక్తులు ఉండగా నలుగురు వ్యక్తులను పట్టుకున్నమని ఒకరు పరారైనట్లు తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు. ఇటీవల నిర్మల్ జిల్లాలో మత్తుమందులు లభ్యం కావడం, ఇప్పుడు ఆదిలాబాద్‌లో వెలుగు చూడడం చర్చనీయాంశంగా మారింది.

## గిరిజనుల సంక్షేమానికి

**ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతీయ ఉత్రక్ష గ్రామ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జనజాతీయ ఉత్రక్ష గ్రామఅభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 నుంచి 30 వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి అవసరమైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి రోజు వారిగా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించాలని, బ్యాంకు ఖాతాలు లేని వారిని గుర్తించి ఖాతాలు తెరిపించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు నిర్ధారించాలని, స్వయం సహాయక సంఘాల్లో నమోదు వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించాలన్నారు. విద్యుత్ సరఫరా లేని గ్రామాలను గుర్తించి అర్హులైన వారికి వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త వారికి జాబ్ కార్డులను అందించాలని సూచించారు. కేంద్రప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రధాన మంత్రి జూగా పథకం చేపట్టిందని తెలిపారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు



**ఆదిలాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ బడుల్లో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతోందని, అందుచేతనే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బేల మండలం దహేగాం, సాత్నాల మండలం మాంగుర్ల గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి, పిల్లల గ్రోత్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత చదువు నాణ్యమైన విద్య అందుతొందన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం మండలంలోని చిర్రకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును సందర్శించి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహిసస్తున్నామని అన్నారు. భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ పోచయ్య, ఆర్ఐ సాయి, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి



**బెల్లంపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలో ఐఎన్టియుసి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బెల్లంపల్లి ఏరియా కేంద్ర కార్యాలయం గోలేటిలో గురువారం ఐఎన్‌టియూసి ముఖ్య నాయకుల సమావేశం ఏరియా వైస్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సెంట్రల్ కమిటీ సెక్రెటరీస్ సంఘం ప్రకాష్ రావు, అందే వీరస్వామి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ... అందరూ కలిసికట్టుగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్మికుల పక్షాన ఐ ఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జానక్ ప్రసాద్ వర్ప్ పైన ఇన్కమ్ టాక్స్ రద్దు, కార్మికుల సొంతింటి పథకం కోసం కృషి చేస్తున్నరని తెలిపారు. ఇప్పటికే కార్మికుల సదుపాయం కోసం డిస్పెన్సరీ నుంచి డైరెక్ట్ గా కార్పొరేట్ హాస్పిటల్ కి రెఫెర్ చేయడం జరుగుతుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు ప్రమాదం సంభవించినప్పుడు ఒక కోటి 20 లక్షలు కార్మికుడికి అందేలా, అలాగే, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాట కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించిన ఘనత జనక్ ప్రసాదు దని వెల్లడించారు. గత ఎన్నికల్లో ఏఐటీయూసీకి మద్దతిచ్చి గెలిపించిన టీబీజీకేఎస్ నాయకులు ఇవాళ ఏఐటీ యూసీనే హక్కులు సాధించాలని డిమాండ్ చేస్తూన్న నక్కజిత్తుల పార్టీలను నమ్మవద్దని వెల్లడించారు. రాబోయే రోజుల్లో వారి మధ్య స్నేహం ఇలానే కొనసాగుతుందని జోష్యం చెప్పారు. సమావేశంలో ఏరియా సెక్రెటరీ శ్రీనివాస్,సోకాల శ్రీనివాస్, మాసాడి నారాయణ, ఖైరగూడ ఫిట్ సెక్రెటరీ భాస్కరాచారి, సి హెచ్ పి ఫిట్ సెక్రెటరీ దుండ్రా రవికుమార్, కుమారస్వామి, రామ్మోహన్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కబ్జాకు యత్నం.. అడ్డుకున్న ఆటో యూనియన్ నాయకులు



**బెల్లంపల్లి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని నడి బొడ్డున ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడానికి యత్నాలు జరుగుతుండడం స్థానికంగా సంచలనంగా మారింది. స్వచ్ఛంద సేవా సంస్థ ముసుగులో ఆస్థలాన్ని ఆక్రమించుకోవడానికి యత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ స్థలంలో ఆటోలను పార్కింగ్ చేసుకుంటున్నారు. బెల్లంపల్లి నుంచి భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలాలకు ఇక్కడి నుంచి ఆటోలు రాకపోకలు సాగిస్తూ ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేస్తుంటాయి. ఆర్డీవో హరికృష్ణ తమకు ఆటో పార్కింగ్ స్థలాన్ని అన్నదానాలు నిర్వహించడానికి నాలుగు గుంటలు కేటాయించినట్లు సదరు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రచారం చేసుకోవడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. పట్టణానికి చెందిన ఓ స్వచ్ఛంద సేవా సంస్థ గత కొన్ని ఏండ్ల నుంచి కాంటా చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అన్నదానాలు నిర్వహించడానికి తమకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రెవెన్యూ అధికారులు విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.

**జీవనాధారం కోల్పోతామని..**
ఇదిలా ఉండగా గత కొన్ని రోజుల నుంచి తమకు ఆటో పార్కింగ్ స్థలంలో రెవెన్యూ అధికారులు నాలుగు గుంటల స్థలం కేటాయించినట్లు ప్రచారం చేసుకోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ నాయకులు ఆర్డీవో హరికృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని ఏండ్లుగా తాము ఆటోలను ఆ స్థలంలో పార్కింగ్ చేసుకుంటున్నామని తమ జీవనాధారం కోల్పోతామని ఆ స్థలాన్ని ఎవరికీ కేటాయించవద్దని కోరారు. ఈ క్రమంలో తమకు ఆస్థలం కేటాయించారని చెబుతూ ఈనెల 11న ఆ స్థలంలో అన్నదానం నిర్వహించడానికి సదరు సేవా సంస్థ సభ్యులు టెంట్లు వేయడానికి ముందుకు వచ్చారు. దీనిని ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో వారు చేసేదేమి లేక యధావిధిగా పల్లెటూరి బస్టాండ్ ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. పార్కింగ్ చేసుకుంటున్న స్థలాన్ని సేవా సంస్థకు కేటాయించడం సరి కాదని, గత కొన్ని ఏండ్ల నుంచి పార్కింగ్ చేసుకుంటున్నామని, అలా చేస్తే ఈనెల 18న ఆటోలను ఎక్కడికక్కడ నిలిపి వేసి కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేయనున్నట్లు నాయకులు హెచ్చరిస్తున్నారు.

**ఆ స్థలం ఎవరిది కాదు-01 బిపిఎల్ 12బీ**
**హరికృష్ణ, బెల్లంపల్లి ఆర్డీవో**
పట్టణం నడిబొడ్డున పల్లెటూరి బస్టాండ్ వెనుక ఉన్న స్థలం ప్రభుత్వానిదే. ఆ స్థలం ఆటో డ్రైవర్లకు గానీ జనహిత సేవా సమితి స్వచ్ఛంద సేవా సమితికి కానీ ఎటువంటి సంబంధం లేదు. అన్నదానాల కోసం స్థలం కావాలంటే స్థలాన్ని చూపించామే తప్పా. ఎటువంటి స్థలం పత్రాలు ఇవ్వ లేదన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం

# పిడుగు పాటుతో ఆరుగురు మృత్యువాత

■ రెండు చోట్ల ప్రమాదాలు.. ■ బేల మండలంలో ఇద్దరు ■ గాదిగూడలో నలుగురు



■ మరో ఏడుగురికి తీవ్ర గాయాలు ■ రిమ్స్‌కు తరలింపు ■ మృతులంతా వ్యవసాయ కూలీలే
■ విత్తనాలు నాటుతుండగా ప్రమాదం ■ ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు ■ కలిచి వేసిన రోదనలు..
■ పరామర్శించి పలువురు నాయకులు ■ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ













**ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటుతో గురువారం ఆరుగురు కూలీలు మృత్యువాత పడ్డారు. చేనులో పనిచేనులో పని చేస్తుండగా.. ఒక్కసారి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాదిగూడ మండలంలో నలుగురు, బేల మండలంలో ఇద్దరు చనిపోయారు. వివరాలిలా ఉన్నాయి. గాదిగూడ మండలంలోని పిప్రి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పెందోర్ మహద్‌రావు చేనులో మక్క విత్తనాలు విత్తేందుకు 13 మంది కూలీలు పని కోసం వెళ్లారు. భారీ వర్షం కుస్తుండడంతో చేను వద్దే ఉన్న పందిరిలోకి వెళ్లారు. ఈ క్రమంలోనే భోజనం చేస్తుండగా.. ఒక్కసారి పిడుగు వారిపై పడింది. దీంతో సిడాం రాంబాయి(35), పెందోర్ మహద్‌రావు(42), పెందోర్ సంజన్న(19), మంగం భీం బాయి(35) అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ జీవన్‌రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పిడుగు పడి నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**బేల మండలంలో ఇద్దరు..**
సొంఖాస్ గ్రామానికి చెందిన కోవ సునీత(38) వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నది. గురువారం చేనులో పని చేస్తుండగా పిడుగు పడడంతో ఆమె అకడికక్కడే మృతి చెందింది. రోజూ కూలీ పనులకు వెళ్లి వచ్చే అమ్మ మృతి చెందిందన్న వార్తతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సునీతకు భర్త భారత్‌తోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. అలాగే పెండల్‌వాడ గ్రామానికి చెందిన గెడం నందిని(30) కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేక పోవడంతో సాంగిడి గ్రామంలో ఉంటున్న తన తల్లి గారింట్లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నది. ఆమె భర్త హైదరాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. పిల్లల భవిష్యత్ చేసిన అప్పులు ఎలా తీర్చాలో అని భార్య కూడా వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో కూలీ పనులకు వెళ్లిన ఆమె పిడుగు పడి మృతి చెందడంతో గ్రామం శోకసంద్రంలో మునిగింది. ఆమెకు భర్త, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగ్‌నాథ్ తెలిపారు.

**పిడుగుపాటుతో మరణించడం బాధాకరం..**
**మాజీ మంత్రి జోగు రామన్న**
ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపడి ఆరుగురు మరణించడం బాధాకరమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పిడుగుపడి బేల మండలంలో ఇద్దరు వ్యవసాయ కూలీలు, గాదిగూడలో నలుగురు కూలీలు మరణించగా రిమ్స్ మార్చురీలో ఉన్న మృతదేహాలను ఆయన పరిశీలించారు. పేద కుటుంబాలకు చెందిన వారు వ్యవసాయపనులు చేస్తుండగా పిడుగుపడి మరణించిన ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆరుగురు కూలీలు మరణించడం వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపిందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రౌతు మనోహర్, యూనిక్ అక్బానీ, తన్వీర్, రాజేశ్ ఉన్నారు. పిడుగుపాటు బాధితులను సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ కూడా నాయకులతో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు..**
గత రెండు రోజుల నుండి జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. గురువారం సైతం జిల్లాలోని ఆయా మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో పిడుగుపాటుకు గురై మృతి చెందుతున్నారు. గాడిగుడాలోని పిప్రిలో పిడుగు పాటుకు గురై 6గురు మృతి చెందడం వల్ల గ్రామంలో ఇరు కుటుంబ సభ్యులు రోదనలు అందరిని కలచివేశాయి. అందరూ ఒకే గ్రామం కావడంతో ఎక్కడా చూసిన కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. ఈ ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడంపై అందరూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏ నోట విన్న అయ్యో పాపం అంటూ విలపించిన దృశ్యాలతో కనిపిస్తున్నాయి.

# సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి





**బేల, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
రైతులు వ్యవసాయంలో సేంద్రియ సేంద్రియ పద్ధతులనే పాటించాలని శాస్త్రవేత్త డాక్టర్ డి.కుమార స్వామి అన్నారు. ఈ సందర్భంగా గురువారం బేల మండలంలోని సంగ్వి గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమంలో భాగంగా వికసిత కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం, పురుగు మందులు పిచికారిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి, వ్యవసాయంలో తక్కువ యూరియా వాడకం, ఎరువులు పురుగు మందులు. గడ్డి మందుల రసీదులను భద్రపరచడం, సాగునీటి ఆదా చేయడం, పంట మార్పిడి పద్ధతి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వంటి ఆరు అంశాల గురించి వివరించారు. భారత ప్రభుత్వ వ్యవసాయ. రైతు సంక్షేమ శాఖ సహకారంతో భారత వ్యవసాయ పరిశోధన మండలి మే 29 నుండి జూన్ 12, 2025 వరకు దేశవ్యాప్తంగా 'వికసిత కృషి సంకల్ప్ అభియాన్" అనే పేరుతో చేపడుతున్న భారీ ప్రీ-ఖరీఫ్ ప్రచారాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తేనెటీగల పెంపకం, సోలార్ పానెల్ వారి క్షేత్రాలలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడం, అటవీ చెట్ల పెంపకం, చిరు ధాన్యాల పెంపకం, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 1.5 కోట్ల మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ కళాశాల, అదిలాబాద్ పాల్గొని వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న విస్తరణ కార్యక్రమాలను ఇతర మాధ్యమలైనటువంటి టీవీ, వార్తా పత్రికలు, రేడియో, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సమాచారాన్ని ఎలా తెలుసుకోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రెడ్డి, డాక్టర్ జి. అనిత, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడిలో చదువుకొని ఎమ్మెల్యేనయ్యా

బడిబాట కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, అన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన కొనసాగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూ నిఫామ్‌లు అందజేశారు. అనంతరం అనిల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హంగు ఆర్భాటాలు తప్ప ప్రైవేటు పాఠశాలల్లో ఏమి ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులే నేడు కలెక్టర్లుగా, డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నారని అంతెందుకు తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కూడా ప్రభుత్వ పాఠశాలలో నేను చదువుకున్న చదివే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భూమారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మండల కన్వీనర్ శివారెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## లింగాపూర్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**కడెం, ఖానాపూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)**
కడెం మండలం లింగాపూర్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటైనట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ మహాజన్ జితేందర్ గుప్తా గురువారం తెలిపారు. ఈ మేరకు అధ్యక్షుడిగా కటకం రవీందర్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బీగాల చంద్రశేఖర్, కోశాధికారిగా నీలి అరవిందు, సభ్యులుగా శ్రీహరి, జగన్ లతో పాటు మరో పది మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో వాసవి క్లబ్ కార్యవర్గాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎలిమెల మనోజ్ కుమార్, రీజినల్ చైర్పర్సన్ కొత్త సునీల్ లతో పాటు లింగాపూర్ ఆర్యవైశ్య సభ్యులు, పలువురు పాల్గొన్నారు.



# వణుకు పుట్టిస్తున్న తమన్నా కొత్త మూవీ పోస్టర్..

మిల్క్ బ్యూటీ తమన్నా భాటియా సినిమాల జోరు ఏమాత్రం తగ్గడం లేదు. భాష తో సంబంధం లేకుండా బాలీవుడ్, టాలీవుడ్, ఇతర ఇండస్ట్రీలలో కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా మారింది. ఇటీవలే 'ఓదెల-2'తో(Odela 2) తెలుగు ప్రేక్షకులను మెప్పించిన తమన్నా ఇప్పుడు హిందీ సినిమాల్లోనూ బిజీగా మారింది.ఈ క్రమంలో ఆమె నటిస్తున్న కొత్త హిందీ సినిమా 'VVAN - Force of the Forest'. అడవి నేపథ్యంలో, జానపద థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తుండగా, తమన్నా హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ శాతం అడవుల్లో జరుగుతోంది. చిత్ర నిర్మాణ బాధ్యతలను బాలాజీ మోషన్ పిక్చర్స్, టీవీఎఫ్ మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా చేపట్టాయి.తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్‌ను తమన్నా అభిమానులతో షేర్ చేసుకుంది. సినిమా 2026, మే 15న థియేటర్లలో విడుదల కానుందని తెలిపింది. "అడవి గుసగుసలాడుతోంది... 2026 మే 15న ఆ శక్తి విడుదల అవుతుంది. ఈ అడ్వెంచర్‌ను బిగ్ స్క్రీన్‌పై చూడటానికి సిద్ధంగా ఉండండి!" అంటూ షేర్ చేసిన పోస్టర్ పై రాసుకొచ్చింది. ఈ పోస్టర్ ఇప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఓ పాత ఆలయం, చుట్టూ పచ్చని అడవి, భయానకంగా కనిపించే రెండు భారీ కళ్ళు, వాటి మధ్యలో లాంతర్ పట్టుకుని వెళ్తున్న ఓ వ్యక్తి ఈ పోస్టర్ లో కనిపిస్తుండడం తో ఈ సినిమా లో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఏ లెవెల్ లో ఉంటయో అర్థమవుతోంది.




## కిల్లింగ్ లుక్స్‌లో హనుమాన్ బాబు..



క్యూట్ మాటలతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు హీరోగా కొనసాగుతున్నాడు తేజ సజ్జ. హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన తేజ సజ్జా కిల్లింగ్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అమ్మాయిలు ఇలా చూస్తే ఫ్లాటే. క్యూట్ మాటలతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు హీరోగా కొనసాగుతున్నాడు తేజ సజ్జ. హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన తేజ సజ్జా కిల్లింగ్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ ఫొటోలను చూసి అమ్మాయిలు తేజ సజ్జాకి ఫ్లాట్ అయిపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఉఫ్.. హాట్ ఫోజులతో హీటెక్కిస్తున్న రుహానీ

నటి రహానీ శర్మ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. బ్లాక్ డ్రెస్ లో రహానీ స్టన్నింగ్ ఫోజులు కుర్రాళ్లను హార్ట్ బీట్ పెంచేస్తున్నాయి. ఈ ఫొటోలను మీరు కూడా చూసేయండి. యంగ్ బ్యూటీ రహానీ శర్మ హాట్ ఫొటో షూట్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది. క్లీవేజ్ టాప్ లో ఈ బ్యూటీ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రహానీ శర్మ తెలుగులో చి.ల. సౌ, శ్రీరంగనీతులు, డర్టీ హరీ, హిట్ 1 సినిమాల్లో మెరిసింది. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన రుహానీ.. తమిళ్ ఫిల్మ్ 'కడైసి బెంచ్ కార్తీ' తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ కెరీర్ లో పెద్దగా హిట్స్ లేకపోయినా.. తన గ్లామర్ నటనతో వరుస అవకాశాలు అందుకుంది.సోషల్ మీడియాలో తరచూ గ్లామరస్ ఫొటోలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లో కూడా యాక్ట్ చేసింది రుహానీ.





# నేర నిరూపణలో సరికొత్త టెక్నాలజీ

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల - 12 పోలీస్ స్టేషన్లకు అంబిస్ పరికరాలు పంపిణీ

నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)

నేరాల నియంత్రణకు కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు కొత్తగా మంచూరైన టెక్నాలజీ సామాగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ యుగంలో నేరగాళ్లు తెలివి మీరుతున్నారు, దర్యాప్తు అధికారులకు చిక్కకుండా ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. గతంలో వేలి ముద్రల ఆధారంగానే నేర దర్యాప్తు చేసేవారు, కానీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అంబిస్ టెక్నాలజీతో కాలి ముద్రలు, ఐరిస్, ముఖ కవళికలు, ఎత్తు, బరువు చేతి రాత, ఇలా ప్రతి విషయాన్ని నమోదు చేయవచ్చు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం12 పోలీసు స్టేషన్లకు ఈ అంబిస్ పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో అఫిజ్ టెక్నాలజీ ఉపయోగించి లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు,అర చేతి ముద్రలు మాత్రమే తీసుకునేవాళ్ళం ,కానీ ఇప్పటి నుండి అత్యాధునిక టెక్నాలజీ అయిన అంబిస్ ను ఉపయోగించడం జరుగుతుంది. ఈ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా నేరగాళ్ళ యొక్క పూర్తి సమాచారం అనగా ముఖ కవళికలు, ఐరిస్ (కళ్లు), ఎత్తు, బరువు, పాదముద్రలను తీసుకొని డేటాబేస్ సర్వర్‌లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది. తద్వారా ఆ నేరగాళ్లు మళ్ళీ ఎప్పుడైన నేరం చేసి పట్టుబడినప్పుడు ఈ అంబిస్ టెక్నాలజీ ఉపయోగించి, నేరగాళ్లను చాలా సులభంగా గుర్తిస్తామని పేర్కొన్నారు. ఫింగ ర్ ప్రింట్ లైవ్ స్కానర్, ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్‌ను సద్వినియోగం చేసు కోవాలని, ఈ డివైస్‌ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఫింగర్ ప్రింట్ ఇంచార్జి ఏ.ఎస్ఐ కిరణ్‌తో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల నేరాలు, సస్పెక్ట్ చెక్ పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా తమ విధులలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో నిబద్దతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు,ప్రవీణ్ కుమార్, క్రిష్ణ,డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఆర్ఐ లు రాం నిరంజన్ రావ్ (అడ్మిన్), శేఖర్, రామక్రిష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్సైలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం






ఆసిఫాబాద్, జూన్ 12 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ రోజు 11 సంవత్సరాల మోదీజీ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మరియు సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి దేశాన్ని ఉన్నత దిశగా మోదీజీ ప్రభుత్వం తీసుకుపోతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేని తనంతో విమర్శలు చేస్తున్నాయని అన్నారు. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే క్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం అమలు చేసిందని, తద్వారా ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మురళి, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## ఎస్టీపీపీలో ఎంఎన్‌జీఎల్

# బృందం పర్యటన

జైపూర్, జూన్ 12 (ప్రభాత సమాచారం)

మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గురువారం మహారాష్ట్ర న్యాచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జీఎల్) బృందం పర్యటించినట్లు ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. జీఎం (ఓసీ పీఎస్) డీవీఎస్ఎన్ రాజు ఆ ధ్వర్యంలో బృందం అధికారులు ఎస్టీపీపీలోని మైన్స్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. థర్మల్ ప్లాంట్‌లో లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ వినియోగానికి అవసరమైన సదుపాయాలను పరిశీలించారు. అనం తరం నిర్వహించిన సమావేశంలో న్యాచురల్ గ్యాస్ వినియోగం ద్వారా కర్బన ఉద్గారాల తగ్గింపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని సభ్యులు పేర్కొన్నారు. ఎస్టీపీపీ అధికారులు జేఎన్‌సింగ్, శివ ప్రసాద్, మురళీధర్, మదన్ మోహన్ పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో మృతి చెందిన

# కుటుంబాలను ఆదుకుంటాం..!

### పిడుగు పాటు సంఘటన దురదృష్టకరం..!

### బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు.!

### క్షత గ్రాతులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశం

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడా మండలంలోని పిప్పిరి గ్రామంలో నలుగురు వ్యక్తులు, బేల మండలంలోని సొన్నాస్, సాంగ్వీడి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు పిడుగు పాటుతో మృతి చెందటం దురదృష్టకరమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గాదిగూడ,బేల మండలాల్లో పిడుగు పాటుతో 6 మంది అక్కడికక్కడే మృతి చెందటం తీవ్రంగా కలిచివేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు పంట పొలాలలో వెల్లకూడదని సూచించారు.రిమ్స్ ఆసుపత్రిలో పిడుగు పాటుతో తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు.మృతుల పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వరద నష్ట నివారణపై

# కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు

నిర్మల్, జూన్ 12 (ప్రభాత సమాచారం)

రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

